జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 9, మే 2025
www.prajajyothinews.com



## మిస్ వరల్డ్ రాక సందర్భంగా డీసీపీ తో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు





# కార్పొరేట్ స్థాయి వైద్యం కోదాడ కు తేవడం అభినందనీయం

**- మెరుగైన వైద్య సేవలు అందించి ఎస్వీఎస్ వైద్యశాల పేరు తెచ్చుకోవాలి -మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

కోదాడ టౌన్, మే 8 (ప్రజా జ్యోతి): నగరాలకే పరిమిత మైన కార్పొరేట్ స్థాయి వైద్యం కోదాడ కు అందుబాటు లోకి తేవడం అభినందనీయమని రాష్ట్ర భారీ నీటిపా రుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో ఫ్లై ఓవర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కోదాడ హుజూ ర్నగర్ ప్రాంత ప్రజలకు అందుబాటులో కార్పొరే ట్ వైద్యాన్ని అందించాలని వైద్యులకు సూచించారు పూర్తి వ్యాపార దృక్పథంతో కాకుండా వైద్యులు సేవా దృక్పథంతో పేద మధ్యతరగతి ప్రజలకు సేవలు అందించా లన్నారు. ప్రజలకు విద్య వైద్యం అత్యంత ఆవశ్యకమని కోదాడలో మెరుగైన వైద్య సదుపా యాలు అందుబాటులోకి రావడం ప్రశంసనీయమన్నారు. అభివృద్ధికి చెందిన అంశాలపై తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు. వైద్యశాలలో అత్యాధునిక సదుపా యాలు అందుబాటులో ఉన్న వైద్య సేవల వివరాలను నిర్వాహకులు డాక్టర్ శివప్రసాద్ రావూరు మంత్రికి వివ రించారు. అనంతరం డాక్టర్




వివరాలు 2లో..

## ప్రజా పాలనలో సబండ వర్గాలకు లబ్ధి

**- కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మందుల**



తుంగతుర్తి, మే 8,(ప్రజా జ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజాపాలనలో సబ్బండ వర్గాలకు మేలు జరగడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగిస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 60 మంది లబ్ధిదారులకు రూ.6,006,960 లక్షల విలువచేసే చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.

3లో..

## ప్రపంచ అందాల భామలు రాక సందర్భంగా ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీసు బృందం



భూదాన్ పోచంపల్లి, మే 08 (ప్రజాజ్యోతి)పట్టణ కేంద్రంలోని స్థానిక టూరిజం పార్కులో ఈనెల 15వ తేదీన ప్రపంచ అందాల భామలు పర్యటన సందర్భంగా ఏర్పాట్లను క్రైమ్ డీసీపీ నర్సింహా రెడ్డీ అడిషనల్ డీసీపీ శ్యామ్ సుందర్ ఏఆర్ అడిషనల్ డిసిపి వెంకట్ రెడ్డి ఐటి సెల్ డీస్పీ, ఏసీపీ నరేందర్ గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేపట్టేందుకు సంబంధిత ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా ప్రాంతాలలో చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లను అడిగి తెలుసుకుని

వివరాలు 6లో..



## భూ సమస్యల సత్వర పరిష్కారం కోసమే భూ భారతి

**- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

గరిడేపల్లి,మే 08(ప్రజా జ్యోతి): భూ సమస్యలకు సత్వర పరిష్కారం భూ భారతి చట్టం ద్వారానే లభిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెలిదండ, గానుగబండ గ్రామాలలో రెవెన్యూ సదస్సులను కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతు గుర్తింపు కార్డుల

వివరాలు 3లో..

## కేంద్రప్రభుత్వ పథకాల కోసం ఫార్మర్ రిజిస్ట్రేషన్ను సద్వినియోగం చేసుకోవాలి

### - మండల వ్యవసాయ అధికారి పాలెం రజని



**కోదాడ టౌన్, మే 8 (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం అందించే పథకాల కోసం ప్రతి ఒక్కరైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోదాడ మండల వ్యవసాయ అధికారి పాలెం రజనీ అన్నారు. బుధవారం కోదాడ మండల పరిధిలోని అల్వాల పురం రైతు వేదికలో ఫార్మ్మార్ రిజిస్టేషన్ పై రైతులకు అవగాహన కల్పించారు. ఆధార్ తరహాలోనే రైతులకు పదకొండు అంకెలతో విశిష్ట గుర్తింపు కార్డులు కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని దానిని తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభం చేశారని , భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా ఫార్మ్మార్ రిజిస్ట్రేషన్ కోసం వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర మరియు మీ సేవా కేంద్రంలో దరకాస్తు చేసుకున్నట్లయితే వారికి కార్డులు అందించి కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలు అందుతాయని , తెలియ పరచడమైనది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి నగేష్. రైతులు , తదితరులు ఉన్నారు.

## శ్రీరాంపురం వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి



**కోదాడ టౌన్, మే 8 (ప్రజా జ్యోతి):** కోదాడ పరిధి లోని శ్రీరంగాపురం బైపాస్ వద్ద అండర్పాస్ కావాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు గురువారం వినతిపత్రం అందజేశారు. అండర్పాస్ లేకపోవడం మూలంగా రహదారి దాటే సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన మంత్రికి వివరించారు. అండర్ పాస్ నిర్మించి ప్రమాదాలను నివారించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధావల్, గంధం గిరి ఉన్నారు.

## భారత్ లో అక్రమ పాకిస్తాన్ వాసులని బహిష్కరించాలి

### -గ్రామ, మండల కేంద్రాలలో మార్కుడ్రిల్ అవగాహన సదస్సులు నిర్వహించాలని సిఐ కి బిజెపి నాయకుల వినతి పత్రం



**నాగారం మే 8 ప్రజా జ్యోతి.** భారతదేశంలో అక్ర మంగా నివసిస్తున్న పాకిస్థానీయులను వెంటనే బహిష్కరించాలని బిజెపి నాగారం మండల అధ్యక్షులు కుంభం కరాణ్కర్ ఆధ్వర్యంలో బీజేవైఎం రాష్ట్ర స్టడీ సర్కిల్ కన్వీనర్ కన్నెబోయిన రాము యాదవ్ గురువారం బిజెపి నాయకులతో కలిసి నాగారం పోలీస్ స్టేషన్లో సీఐ రఘువీర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కర్ణాకర్, కన్నెబోయిన రాము యాదవ్ మాట్లాడుతూ పాకిస్థాన్ ఐఎస్ఐ, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందని,ఏప్రిల్ 22 న కాశ్మీర్ లో ప్రభాకర్ని పహాల్గామ్ ప్రాంతం లో ఉగ్రవాదులు క్రూరమైన దాడికి పాల్బడి 26మంది అమాయక భారత పౌరుల ప్రాణాలు బలిగొన్నారు అని అట్టి చర్య దేశ వ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతి ని కలిగించిందన్నారు. అదేవిధంగా గ్రామ, మండల కేంద్రాలలో యువతకు మార్క్ డ్రిల్ నిర్వహించి అవగాహన సదస్సులు కల్పించాలని సిఐ ని కోరినట్లు తెలిపారు. తద్వారా యువజన సంఘాలు మరియు అన్ని రాజకీయ పార్టీలు ప్రజాప్రతినిధులు అన్ని రకాలుగా ప్రజలని చైతన్యపరిచి ప్రజలు సాహసిద్ధంగా సిద్ధంగా ఉండేలా చేయాలని రాము యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎల్లా చారి,మండల నాయకులు నర్సింగ్ వెంకన్న,భాష బోయిన యాదగిరిగారు,నీలం లింగయ్య, ఈటూరు గ్రామ శాఖ అధ్యక్షులు కన్నబోయిన రాములు, పేరాల భాష,అంజయ్య ,బుల్లెట్ల సురేష్,సతీష్ తదితరు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్థాయి వైద్యం కోదాడ కు అందుబాటులోకి తేవడం అభినందనీయం

### - మెరుగైన వైద్య సేవలు అందించి ఎస్వీఎస్ వైద్యశాల పేరు తెచ్చుకోవాలి

### -మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి








**కోదాడ టౌన్, మే 8 ( ప్రజా జ్యోతి):** నగరాలకే పరిమితమైన కార్పొరేట్ స్థాయి వైద్యం కోదాడ కు అందుబాటులోకి తేవడం అభినందనీయమని రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో ఫ్లై ఓవర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కోదాడ హుజూర్నగర్ ప్రాంత ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యాన్ని అందించాలని వైద్యులకు సూచించారు పూర్తి వ్యాపార దృక్పథంతో కాకుండా వైద్యులు సేవా దృక్పథంతో పేద మధ్యతరగతి ప్రజలకు సేవలు అందించాలన్నారు. ప్రజలకు విద్య వైద్యం అత్యంత ఆవశ్యకమని కోదాడలో మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం ప్రశంసనీయమన్నారు. అభివృద్ధికి చెందిన అంశాలపై తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు. వైద్యశాలలో అత్యాధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్న వైద్య సేవల వివరాలను నిర్వాహకులు డాక్టర్ శివప్రసాద్ రావూరు మంత్రికి వివరించారు. అనంతరం డాక్టర్ శివప్రసాద్ రావూరు మాట్లాడుతూ వైద్యశాలలో హైదరాబాద్ వంటి నగరాలకు దీటుగా గుండె ఊపిరితిత్తులు మెదడు నరాలు మూత్రపిండా వ్యాధులు క్రిటికల్ కేర్ ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు ప్రతి విభాగానికి అనుభావజ్ఞులైన వైద్యులు వైద్య పరికరాలు వ్యాధి పరిశోధక యంత్రాలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. వైద్యశాల అన్నివేళలా అందుబాటులో ఉంటుందన్నారు అనంతరం వైద్యశాల యాజమాన్యం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించింది ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ రావూరు శివప్రసాద్, డాక్టర్ నరేందర్ ఎస్ వి ఎస్ హాస్పిటల్ వైద్యుల బృందం, కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, కోదాడ హుజూర్నగర్ ఐఎంఎ వైద్యులు కోదాడ హుజూర్నగర్ పట్టణాల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం : బూతుకూరి వెంకటరెడ్డి.



**నడిగూడెం ,మే 8 ,ప్రజా జ్యోతి:** దేశానికి స్వాతంత్రం తీసుకవచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూతుకూరి వెంకటరెడ్డి అన్నారు. జై బాపు,జై బీమ్, జై సంవినాద్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోచాకిరాల, శ్రీరంగాపురం, రత్నవరం,తెల్లబెల్లి, గ్రామాలలో పాదయా త్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలు భారత రాజ్యాంగాన్ని సమర్థిస్తూ అంబేద్కర్ ను ప్రపంచ మేధావుగా కీర్తిస్తుంటే బిజెపి మాత్రం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దు చేయాలని కుట్ర పందుతుందని విమర్శించారు. భారత రాజ్యాంగంలో పొందపరచిన విధులు హక్కుల గురించి, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, దున్నా శ్రీనివాస్,వేపూరి సుధీర్,పాతకొట్ల నాగేశ్వరరావు,నూకపంగు వెంకటేశ్వర్లు, రెడ్డిపల్లి సైదులు, మిట్ట గనుపుల మోష,నూకపంగు సతీష్, గోపాలదాసు గోవిందు,లంజపల్లి వీరబాబు,సోమగాని రవి, రామిని విజయ వర్ధన్ రెడ్డి, పసుపులేటి వినయ్ వర్ధన్ బాబు,కాంపాటి ఉపేందర్,మొలుగూరి నరసింహారావు,బడేటి నరేష్, కొల్లు వీరయ్య, నలమాద వీరబాబు,నెమ్మాది స్వామి,చేకూరి నాగరాజు,రణబోతు రామిరెడ్డి,గుజ్జా అంజి,ఈదా శ్రీనివాసరెడ్డి,నెలమర్రి శ్యామ్,మారిశెట్టి నరసింహారావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్, మండలం మైనార్టీ నాయకులు షేక్ రియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనుల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలి

**వలిగొండ మే08(ప్రజాజ్యోతి )** జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న కూలీలకు పనులు చేసే స్థలంలో ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. గురువారం మండలంలోని టేకులసోమారంలో కూలీలు పనిచేస్తున్న వారి దగ్గరకు వెళ్లి ఆయన మాట్లాడుతూ కూలీలకు ప్రభుత్వం కనీస సౌకర్యాలైన మంచినీరు,నీడకు టెంటు,ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలని రోజువారి కూలీ చెల్లింపు తో పాటు పారా,గడ్డపార,తట్టలకు ప్రభుత్వం చెల్లిస్తున్న ఇతర బిల్లులు ఎంత ఇస్తున్నారో తెలిసేందుకు 'పే'సిప్పులు వెంటనే ఇవ్వాలని అన్నారు. కూలీలకు వారానికి ఒక్కసారి కూలీ డబ్బులు చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని కుట్ర చేస్తుందని, ఈ నెల 20 నా నిర్వహించే దేశ వ్యాపారం సమ్మెకు మద్దతు తెలుపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చేగురి నగేష్, చేగురి మారయ్య, రవి, రాం చంద్రర్, యాదయ్య, భారతమ్మ, రత్నమ్మ, లలిత, పద్మ, ఎల్లమ్మ, పోచమ్మ, సాలమ్మ, లావణ్య, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలనలో సబండ వర్గాలకు లబ్ధి

## - కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మందుల



**తుంగతుర్తి, మే 8,(ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజాపాలనలో సబ్బండ వర్గాలకు మేలు జరగడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగిస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 60 మంది లబ్ధిదారులకు రూ. 6,006,960 లక్షల విలువచేసే చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజాపాలనలో పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దయానందం, ఎంపీడీవో శేష్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి,కలకొట్ల మల్లేష్, దాసరి శీను,చింతకుంట్ల బాబు, గంగ రాజు, మంగళపల్లి నాగరాజు,రెవిన్యూ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఐల మౌనికకు ఘన సన్మానం



**హుజూర్ నగర్ మే 08 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో పట్టణంలోని 10 వ వార్డ్ కి చెందిన ఐల నాగరాజు – నిర్మల కూతురు ఐల మౌనిక లో 571 /600 మార్కులతో 10/10 గ్రేడ్ సాధించడం తో మాజీ వార్డ్ మెంబర్ దుగ్గి అన్నపూర్ణ, ఐద్వా మహిళ సంఘం సభ్యురాలు దుగ్గి నాగమణి ల అధ్వర్యంలో మౌనికను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా చదువు పై ప్రత్యేక శ్రద్ధ చూపించి మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, రేపాకుల మురళీ దుగ్గివేణు ఇందిరాల శ్రీనివాస్ దుగ్గి సాయిబాబ వడ్లానపు గురవయ్య సుదర్శిని మింటు కార్తీక్ మహేంద్రర్ లు పాల్గొన్నారు.

# అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో నూతన సీఐ కి సన్మానం

## సిఐకి శుభాకాంక్షలు తెలియజేస్తున్న పసుపునూరి వీరేశం



**ఆలేరు, మే 8(ప్రజా జ్యోతి):** ఆలేరు పట్టణానికి ఇటీవల నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం ఏర్పాటయ్యింది. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కొండల్ రావు ను అఖిలపక్ష కమిటీ నాయకులు కలిసి అభినందనలు తెలియజేశారు. గురువారం ఆలేరు రెవెన్యూ డివిజన్ అఖిలపక్ష కమిటీ తరఫున కొండలరావుకు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం, కో కన్వీనర్ ఎండి. సలీం, చెక్క వెంకటేష్, మొరిగాడి చంద్రశేఖర్, బాంబే రవి, సముద్రాల సత్యం, కామెడీ ఉప్పలయ్య, ఎలుగల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారం కోసమే భూ భారతి

## - కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**గరిడేపల్లి,మే 08(ప్రజా జ్యోతి):** భూ సమస్యలకు సత్వర పరిష్కారం భూ భారతి చట్టం ద్వారానే లభిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెలిదండ, గానుగబండ గ్రామాలలో రెవెన్యూ సదస్సులను కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ,దరఖాస్తుల స్వీకరణ,హెల్ప్ డెస్క్ తదితర వాటిని సందర్శించి,రైతుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు. సదస్సులో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు. భూభారతి విధివిధానాల గురించి,చట్టంలో పొందుపర్చిన అంశాలపై అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారులతో కూడిన బృందాలు అందుబాటులో ఉంటూ భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి భూ రికార్డులు ఆధారంగా వివాదాలు లేకుండా సర్వే చేసి నిర్ణీత గడువులోపు సమస్యలు పరిష్కరిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుతం గరిడేపల్లి మండలంలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు ముగిశాక, జిల్లాలోని అన్ని మండలాల్లో రెవెన్యూ గ్రామాలలో భూభారతి సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులు,ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాగా వెలిదండ లో 269,గానుగ బండ లో 69 దరఖాస్తులు వచ్చాయని ఎక్కువగా సాదా బైనాము, మిస్సింగ్ సర్వేనెంబర్ ల మీద దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తహశీల్దారు బండ కవిత తెలిపారు. ఈ సదస్సులలో హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు,డీఎవో రాజేందర్ రెడ్డి,ఏఆర్ఐ రాంబాబు, ఎమ్మార్ఐ ప్రవీణ్,జూనియర్ అసిస్టెంట్ జాన్ ఖాన్,రెవెన్యూ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వాడపల్లి శివాలయం లో హైకోర్టు జి.పి, ఎ జి.పి ల ప్రత్యేక పూజలు





**దామరచర్ల, మే 08, (ప్రజాజ్యోతి ):** దామరచర్ల మండలంలో ప్రసిద్ధిగాంచిన సంగమ క్షేత్రమైన వాడపల్లి శ్రీ మీనాక్షి అగస్త్యశ్వర స్వామి దేవాలయంలో గురువారం హైకోర్టు గవర్నమెంట్ ప్లీడర్ మంగీలాల్ నాయక్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లిడర్ శైలజ, అవినాష్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణ –మూసి నదుల సంగమ క్షేత్రంలో వెలిసిన మహిమాన్విత దేవాలయాల గురించి తెలుసుకొని కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి తరుణ్ శాస్త్రి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారిని బి. జ్యోతి ఉన్నారు.

# మిస్ వరల్డ్ రాక సందర్భంగా డీసీపీ తో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**యాదాద్రి,మే 8 (ప్రజాజ్యోతి)** భువనగిరి ఈనెల 15వ తేదీ మిస్ వరల్డ్ పర్యటన పురస్కరించుకొని జిల్లాలోని ప్రముఖ దేవస్థానం యాదగిరిగుట్టను డిసిపి ఆకాంక్ష్ యాదవ్ తో కలిసి దేవాదాయ శాఖ సంచాలకులు యాదగిరిగుట్ట కార్య నిర్వాహ ణాధికారి వెంకట్రావు, జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం సందర్శించి చేపట్టబోయే ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేపట్టేందుకు అధికారులతో కలిసి సంబంధిత ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా ప్రాంతాలలో చేపట్టవలసిన ఏర్పాట్లను అధికారులకు సూచించారు. గుట్ట ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని,విద్యుత్ దీపాలతో అందంగా,తీర్చిదిద్దాలని అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి పర్యవేక్షించాలి అన్నారు. చేపడుతున్న ఏర్పాట్లను ఎప్పటికప్పుడు ఫోటోల రూపంలో వీడియోలో రూపంలో వాట్సాప్ ద్వారా తనకు పంపించాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో కృష్ణారెడ్డి, ఏసీపీలు,జిల్లా అధికారులు, ఆలయ అధికారులు మున్సిపల్ కమిషనర్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు. 2



## రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థిని సాయి శ్రీ వర్షిత్ కు ఘన సన్మానం

**- మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**



**మునుగోడు మే 08 (ప్రజా జ్యోతి)** మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గురువారం రోజున మునుగోడు మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు దుబ్బ విజయ భాస్కర్ రాధ ల కుమారుడు దుబ్బ సాయి శ్రీ వర్షిత్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల కళాశాల కనగల్ బ్రాంచ్ తను ఎంచుకున్న వృత్తి విద్య కోర్సు (ఎం ఎల్ టి) విభాగంలో 991/1000 అత్యధిక మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించినందుకు సాయి శ్రీ వర్షితను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు, పై చదువు ల ఖర్చుల నిమిత్తం తన వంతుగా 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం,పోలగోని సైదులు,ఈద శరత్ బాబు, యడవల్లి సురేష్,దోటి కరుణాకర్,బోయ లింగస్వామి,పలువురు నాయకులు,పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## షిర్డీ సాయిబాబా మందిరంలో పూజలు, అన్నదానం



**కోదాడ టౌన్ ,మే 8 ( ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో రామాపురం క్రాస్ రోడ్డులోని షిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా విశేష పూజలు, అన్నదానం నిర్వహించారు. ఖమ్మం జిల్లా అంబాపేట గ్రామ వాస్తవ్యులు చాగంటి నరేష్, వినా దంపతులు కుమారుడు యశ్విన్ శ్రీకర్ అన్నప్రాసన సందర్భంగా 300 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, అర్చకుడు సాయి శర్మ, గురవయ్య, శ్రీను, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, నర్సింహారావు పాల్గొన్నారు.

## హెచ్ఎండిఏ పరిధిలో ఉన్న 242 కాలువలకు సంబం ధించినా సర్వే చేసి నివేదిక సిద్ధం చేయాలి

**- రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి**



**భువనగిరి,మే 8(ప్రజాజ్యోతి)** గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇరిగేషన్ డీఈలు ఏ ఈ లు,సర్వేయర్ లతో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 242 సంబంధించిన, కాలువలు,చెరువుల వారిగా సంబంధిత అధికారులతో సమీక్షించి,సర్వే చేసి ప్రైమరీ, నోటిఫికేషన్ ఫైనల్ నోటిఫికేషన్ నివేదిక సిద్ధం చేసి సంబంధిత పై స్థాయి అధికారులకు నివేది కను సమర్పించాలని అన్నారు. సమావేశంలో భువనగిరి ఆర్డీఓ,కృష్ణారెడ్డి, డిప్యూటీ ఇరిగేషన్ నరసింహ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు... లాభాలు బాగు బాగూ...

**ఎకరాకు 1.25లక్షల ఆదాయం, అంతర్ పంటలతో అదనంగా 40-50వేల ఆదాయం**

**డ్రిప్ పై రాయితీ, నిర్వహణ ఖర్చు చెల్లింపు**

**-రైతు అవగాహన సదస్సు లో జిల్లా మేనేజర్ డాక్టర్ కె. మధుసూదన్ రెడ్డి**



**దామరచర్ల , మే 08, ( ప్రజాజ్యోతి ):** ఆయిల్ ఫార్మ్ సాగు లాభాల పంట పండిస్తుందని, అంతర్ పంటల ద్వారా అదనపు ఆదాయం సమకూరుతుం దని అన్నారు పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ నల్గొండ జిల్లా మేనేజర్ డాక్టర్ కె. మధుసూదన్ రెడ్డి. దామరచర్ల మండల కేంద్రంలో గురువారం రైతులకు ఆయిల్ పామ్ సాగుపై పతంజలి ఫుడ్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ యొక్కప్రాముఖ్యత, సాగు విధానం, భవిష్యత్ అవకాశాల గురించి రైతులకు వివరించారు. పామ్ ఆయిల్ పంట రైతు ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచే పంట అన్నారు, ప్రతి రైతు కేవలం ఒక పామ్ ఆయిల్ మీదనే ఒక ఎకరానికి రూ. 1.25 లక్షల నికర ఆదాయం పొందవచ్చని, అంతర పంటలు వేసినట్లయితే, అదనంగా మరో రూ. 40-50 వేల రూపాయల వరకు ఆదాయం పొందవచ్చని సూచించారు. దేశంలో ప్రస్తుతం 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందన్నారు. ఇందులో 6.5 లక్షల ఎకరాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉండగా, 2.5 లక్షల ఎకరాలు తెలంగాణలో ఉన్నాయన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధికంగా ఆయిల్ పామ్ సాగు తెలంగాణ లోనే ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు భారీ ప్రోత్సాహ కాలను అందిస్తోందని అందులో ముఖ్యంగా బిందు సేద్యంకై సబ్సిడీ, ఎస్సి, ఎస్టీ రైతులకు 100శాతం రాయితి, బిసిలకు 90 శాతం , ఓసిలకు 5 ఎకరాల లోపు ఉంటే 90 శాతం, 5 ఎకరా లకు ఎక్కువ ఉంటే 80 శాతం రాయితినిప్రభుత్వం కల్పిస్తుందన్నారు. వీటితో పాటు మొక్కల కొనుగోలు పై కూడా ప్రభుత్వం సబ్సిడీనీ అందజేస్తుందని, ఒక్క మొక్కకు రైతు 20 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. అదే విధంగా ప్రతి ఎకరానికి రూ. 4200 నిర్వహణ ఖర్చును కూడా అందిస్తోందన్నారు. రైతులు సమయాన్ని వృధా చేసుకోకుండా తక్షణమే పామ్ ఆయిల్ తోటలను వేయాలని ఆయన సూచించారు. ఏరియా ఆఫీసర్ సుధాకర్ ఆయిల్ పామ్ ఉత్పత్తి సాంకేతికతను రైతులకు వివరించారు. మొక్కల నమోదు, సాగు విధానం అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ఫీల్డ్ అసిస్టెంట్స్ రామేశ్వర్, రాజా గ్రామంలో తిరిగి అవగాహన కల్పించారు. గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతులు శ్రీను,జీడయ్య, మొయినొద్దీన్,తదితరులు పాల్గొని తమ అనుభవా లను పంచుకున్నారు. గ్రామంలోని కొంత మంది రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకొచ్చి, అవసర పత్రాలను ఫీల్డ్ సిబ్బందికి అందజేశారు. ఈ సమావేశంతో గ్రామ రైతుల్లో మంచి స్పందన వచ్చిందని ఏరియా ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.



# బిఆర్ఎస్ వస్తేనే మునుగోడుకు అభివృద్ధి జరుగుతుంది



**మునుగోడు: మే 8. (ప్రజా జ్యోతి )** మునుగోడు మండల పరిధిలోని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష మందుల సత్యం ఆధ్వర్యంలో ఈరోజు మునుగోడు మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్లప్రభాకర్ రెడ్డి అంబేద్కర్ చౌరస్తా దగ్గర మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రారంభించిన క్యాంపు కార్యాలయాన్ని తొలగించడం "మునుగోడు క్యాంపు కార్యాలయాన్ని నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నిర్మించాను. ఇప్పుడు ఆ కార్యాలయంపై నా పేరు ఉన్న శిలాఫలకాన్ని తీసేసి, తన పేరుతో కొత్తదాన్ని పెట్టారు. ఇది సార్వత్రిక ప్రమాణాలకు వ్యతిరేకంగా, పూర్తిగా నిరంకుశంగా చేసిన పని," అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలలో %దీ=చా%పార్టీ ఐ యాం లో వేసిన శిలాఫలకాలను కూడా కూలుస్తున్నారు అని"బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి పనుల గుర్తుగా వేసిన శిలాఫలకాలను గ్రామాల్లో తొలగిస్తున్నారు. ఇది రాజకీయ కక్షసాధింపు తప్ప మరేమీ కాదు. ఈ చర్యలు ప్రజలే చూసి తీర్పు చెబుతారు," అని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల తరపున కచ్చితంగా బదులు ఇస్తాం," అన్నారు."రైతులు వడ్లు అమ్మేందుకు ఇబ్బందులు పడుతున్నారు. కేంద్రాలు సరిగా పనిచేయడం లేదు. ప్రభుత్వం మాత్రం కళ్ళు మూసుకొని కూర్చుంది. రైతులను ఈ విధంగా నిర్లక్ష్యం చేయడం సిగ్గు చేటు," అన్నారు."మునుగోడులో రోడ్డు విస్తరణ పేరుతో ఇరువైపులా ఇళ్లను కూల్చేశారు. కానీ తర్వాత రోడ్డు పనులు నిలిపివేశారు. ఇది అభివృద్ధి కాదు ప్రజల జీవితాల మీద గిమ్మత్తు చేయడం,అని అన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ మండల అధ్యక్షులు సత్యం సోషల్ మీడియా కన్వీనర్ కరుణాకర్ , మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొడ్డుపల్లి నరసింహా, మండల ఉపాధ్యక్షులు భూపతిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సాంబయ్య, యాదయ్య, జనరల్ సెక్రెటరీ పగిళ్ల సైదులు, మండల సీనియర్ నాయకుడు, అంజయ్య గౌడ్, పోలేఎంకన్న, బాలరాజు, నరసింహా, శీను, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

# అబ్దుల్ నగర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, మే 08 (ప్రజాజ్యోతి)** అబ్దుల్ నగర్ రైతుల సౌకర్యార్థం నూతన ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగిందని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అబ్దుల్ నగర్ లో పిఏసిఎస్ ఆద్వర్యంలో నూతనంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రం పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి ధారెడ్డి వేణుగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నూతన ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ సిద్దగోని రాజమల్లేష్ గౌడ్ మద్ది చంద్రారెడ్డి మాజీ సర్పంచ్ మునుకుంట్ల బాలచంద్రం గౌడ్ చెన్నకేశవస్వామి దేవస్థాన చైర్మన్ గుండ్ల రమేష్ కొండమడుగు మైసయ్య మల్లయ్య కొండమడుగు రాజు నక్కల రాజిరెడ్డి ఎల్లాస్వామి



బండారు ప్రకాష్ రెడ్డి రోశన్ రామేశ్వర్ చంద్రమౌళి పోచయ్య శేఖర్ రెడ్డి అశోక్ శ్రీకాంత్ జంగా రెడ్డి మల్లారెడ్డి నరేందర్ రెడ్డి సైదిరెడ్డి నర్సిరెడ్డి రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం



**భువనగిరి,మే 8 (ప్రజాజ్యోతి)** ప్రపంచ రెడ్ క్రాస్ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా గురువారం,రోజున భువనగిరి పట్టణంలోని స్థానిక జిల్లా కార్యాలయంలో సంస్థ వ్యవస్థాపకుడు జాన్ హెన్రీ డాంట్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు దిడ్డి బాలాజీ,మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ,ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా వారిని రక్షించడంలో ముందు వరసలో ఉంటుందన్నారు.పకృతి వైపరీత్యాలు సంభవించిన సందర్భంలో,యుద్ధాలసమయంలో ప్రజలకు రక్షణ కల్పిస్తూ వారికి సురక్షిత ప్రాంతాలలో తరలిస్తుందని వారు అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనేక సేవా కార్యక్రమాలతో ప్రజలలో సిపిఆర్,బ్లడ్ డొనేషన్ క్యాంపు మరియు,హెల్త్ క్యాంప్ ల ద్వారా సేవలు అందిస్తున్నదని అన్నారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పౌరులకు ట్రాఫిక్ అవగాహన సదస్సులు నిర్వహించి వారిలోఅవగాహన పెంచుతుంది అని వారు అన్నారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంస్థలో అందరూ భాగస్వాములు అయి సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని వారు జిల్లా ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం లో ఎండీ ఎండీ హమీద్ పాషా,జంపాల అంజయ్య,జానీ,సుజావొద్దీన్ వేణు మాధవ్,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ లో సమ్మర్ బ్రిడ్జ్ పాఠశాల



**బొమ్మలరామారం మే 8 (ప్రజాజ్యోతి)** మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు మేరకు సమ్మర్ బ్రిడ్జి కోర్సు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నిర్మల జ్యోతి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలకు వేసవికాలం సెలవులు రావడంతో పిల్లలు బయట తిరుగుతూ వడ దెబ్బ తగిలి అనారోగ్యానికి గురికాకుండా తల్లిదండ్రులు మంచి నిర్ణయం తీసుకున్నారని సంతోషం వ్యక్తం చేసారు. ఇదేవిధంగా తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటే ప్రభుత్వ బడుల బలోపేతానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయులు ఎలిజిబెత్, అమ్మ ఆద ర్శ కమిటీ చైర్మన్ బాలలక్ష్మి, తాజా మాజీ ఉపసర్పంచ్ దండు యాదగిరి ముదిరాజ్, వాలంటరీ టీచర్ అంకిత, మాజీ విద్యా కమిటీ చైర్మన్ నాయిని లక్ష్మయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు కవీంధర్ , మౌనిక, రాములు, తునికి బాబు, నాయిని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**హాలియా,మే8(ప్రజా జ్యోతి) :** నకిలీ పత్తి విత్తనాలు అమ్మిన కొనుగోలు చేసిన చర్యలు తప్పవని హాలియా ఎస్సై సతీష్ రెడ్డి వ్యవసాయ అధికారిణి సరిత అన్నారు.గురువారం మండలంలోని కొత్తపల్లి రైతు వేదికలో వానాకాలం సీజన్ మొదలయ్యేందుకు మరో నెల రోజులు ఉండగా అరికట్టేందుకు డీలర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు వాడడం వలన భూమి సారవంతం కోల్పోయి రానున్న రోజుల్లో దిగుబడి తగ్గుతుందని పర్యావరణం పై ప్రభావం చూపుతుందని తెలిపారు. నకిలీ విత్తనాలు,పురుగు మందులు అమ్మిన,కొనుగోలు చేసిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు ఎరువులు విత్తనాలు పురుగు మందులు విక్రయించేటపుడు సంబంధిత బిల్లులు రైతులకు ఇవ్వాలని ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని సూచించారు.ధరల పట్టిక, నిలువలు,బిల్ పుస్తకాలు, ఇన్వైసిస్ దుకాణంలో మెయింటైన్ చేయాలని పేర్కొన్నారు.రైతులకు నకిలీ నాసిరకం ఇతర ప్రొడక్ట్స్ లను బలవంతంగా అంటగట్ట వద్దని హెచ్చరించారు.డీలర్స్ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించని యెడల చర్యలు తీసుకుంటామని ఏవో తెలిపారు. సమావేశంలో అసోసియేషన్



అధ్యక్షుడు బచ్చు వెంకన్న, సైదయ్య,వెంకట్ రెడ్డి,శ్రీకాంత్, శ్రీనివాస్ రాంబాబు,లింగయ్య పలువురు డీలర్లు పాల్గొన్నారు.

# సమ్మర్ ఉచిత వాలీబాల్ కబడ్డీ క్రీడలు ప్రారంభం



**కోదాడ టౌన్, మే 8 ( ప్రజా జ్యోతి):** ఈరోజు జడ్పిహెచ్ఎస్ కొమరబండ పాఠశాల నందు సేవ్ ఎన్విరాన్మెంట్ అండ్ పబ్లిక్ స్కూల్స్,అమెరికన్ తెలుగు అసోసియేషన్ మరియు డాక్టర్ రమేష్ శీలా ఆర్థిక సహాయంతో సమ్మర్ వాలీబాల్ మరియు కబడ్డీ ఉచిత శిక్షణ శిబిరాన్ని శాంతిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాంతిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ చందా సుధాకర్ రెడ్డి రిటైర్డ్ ఐఆర్ఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది . ఈ శిక్షణ శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో చందా సుధాకర్ రెడ్డి సంపట రవి గ్రామ పెద్దలు అదేవిధంగా పిడి వివి చారి బ్రహ్మారెడ్డి పిడి, పిడి రంగారావు పిడి ప్రభాకర్ పిడి ఉపేంద్ర శాంతి రెడ్డి ఫౌండేషన్ సభ్యులు వీడి బ్రహ్మారెడ్డి వీటి ప్రదీప్ మరియు పాఠశాల పిడి జి ఏడుకొండలు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించిన యూనిసెఫ్ బృందం

## - బాలింతలు, గర్భిణీలకు అందుతున్న సేవలపై ఆరా



**భూదాన్ పోచంపల్లి, మే 08 (ప్రజాజ్యోతి)** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను యూనిసెఫ్ ఢిల్లీ మరియు రాష్ట్ర ప్రతినిధుల బృందం గురువారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా యూనిసెఫ్ కన్సల్టెంట్ మిస్ క్యాతివాట్స్ మరియు రాష్ట్ర మెటర్నల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శిల్పా సౌజన్య న్యూట్రిషనిస్ట్ ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలు, బాలింతల పరీక్షల కార్యక్రమాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షించి గర్భిణీలతోటి, బాలింతల తోటి, ఆశా కార్యకర్తల తోటి ఆరోగ్య కార్యకర్తల తో పరస్పర గా సంభాషించి వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆరోగ్య సేవలు వాటి అమలు విధానము మరియు వారికి అందించే ఐరన్ ఫోలిక్ ఆసిడ్ అలాగేక్యాల్షియం మాత్రలు వాడే విధానము, వాడిన తర్వాత వారికి వచ్చిన ఉపయోగాలు గురించి క్షుణ్ణంగా సంభాషించి ఈ మాతా శిశు ఆరోగ్య కార్యక్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవ్వడం జరిగింది. అనంతరం ప్రభుత్వ పథకాలు తప్పకుండా అందరికీ అందించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్ ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యశోద మండల వైద్యాధికారిని డాక్టర్ శ్రీవాణి హెల్త్ ఎడ్యుకేటర్ వసంత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పోతా రెడ్డి సూపర్వైజర్లు అరుంధతి శ్రీనివాస్ శ్రీదేవి ఆరోగ్య కేంద్ర నర్సింగ్ ఆఫీసర్ లావణ్య ఫార్మసిస్ట్ ప్రదీప్ ల్యాబ్ టెక్నీషియన్ పద్మ ఆరోగ్య కార్యకర్తలు భవాని వాణి నాగమణి సుమతి జానకి అనురాధ సునీత ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మణ్ బాబు ఎం ఎ బేగ్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు ఆశా కార్యకర్తలు గర్భిణులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి




**నాంపల్లి, మే , 08 (ప్రజాజ్యోతి):** నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం రైతాంగం పెద్ద ఎత్తున సిద్ధం కావాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పిలుపునిచ్చారు. గురువారం నాంపల్లి లో మీడియాతో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గ హక్కులు కాలరాస్తుందని, వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందని, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి పేదల పొట్టలు కొడుతుందని వారు విమర్శించారు. ధరలు నిరుద్యోగం ఎన్నడూ లేనంతగా పెరిగి ప్రజల కొనుగోలు శక్తి తీవ్రంగా పడిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మోడీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. గనులు భూములు విదేశ విధానాలను ప్రతిఘటించడం కోసమే కార్మిక వర్గం రైతాంగం 145 కోట్ల ప్రజల ప్రయోజనాల కోసం జరుగుతున్న ఈ పోరాటంలో రైతాంగం కార్మిక వర్గం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అన్ని రంగాల కార్మికులు అందాలు,అలివేలు మరియమ్మ, గణేష్, సైదులు, ఎల్లేష్, వెంకటయ్య, ఎల్లయ్య, సైదులు, రాములమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తప్పవు

**గరిడేపల్లి,మే 08(ప్రజా జ్యోతి):** మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తామని ఎస్ఐ చలికంటి నరేష్ హెచ్చరించారు.ఇటీవల కాలంలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ బైక్ డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్,కార్ నడిపేటప్పుడు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలి అని అన్నారు.ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినట్లయితే స్వల్ప గాయాలతో బయటపడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.



## ధాన్యము కొనుగోలును వేగవంతం చేయాలి: డీఏఓ శ్రవణ్ కుమార్



**నాంపల్లి,మే,08(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం జిల్లా వ్యవసాయ అధికారి పీ. శ్రావణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని ఆదేశించినారు. తేమ 17శాతం కన్నా తక్కువ ఉండాలని ,తాలు లేని, వడ్లను మాత్రమే కొనుగోలు చేయాల్సిందిగా వ్యవసాయ విస్తరణ అధికారులకు, మార్కెట్ సిబ్బందికి సూచించారు. క్షేత్రస్థాయిలో వున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు. రైతులు మధ్యవర్తి దళారుల నమ్మి మోసపోవద్దని తెలిపారు. సన్నరకం వడ్లకు ప్రభుత్వ కల్పించే రూ. 500 బోనస్ పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు వసతులు కల్పించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

## పిల్లలమర్రిలో చెన్నకేశవస్వామి మాస కళ్యాణం



**సూర్యాపేట రూరల్,మే 08(ప్రజాజ్యోతి)**:మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో గురువారం ఏకాదశి సందర్భంగా శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి మాస కళ్యాణాన్ని అర్చకులు ముడుంభై రఘువరన్ ఆచార్యులు ఘనంగా నిర్వహించారు. దేవి దేవేరులు ప్రత్యేకంగా అలంకరించి తదుపరి కళ్యాణ క్రతువు పూర్తి చేశారు. అర్చకులు మాటాడుతూ. సూర్యాపేట జిల్లాలో ఉత్తర ముఖం కలిగిన పురాతన ఆలయం పిల్లలమర్రిలో ఉండటం విశేషం అని అన్నారు. వైకుంఠంలో ఉత్తర ముఖం ద్వారా సాక్షాత్తు శ్రీమహా విష్ణువును ఏవిధంగా దర్శిస్తామో అదేవిధంగా ఇక్కడ ఆలయం కొలువు దేరి ఉంటుందని బావిలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గర్భాలయంలో భక్తులకు దర్శనం ఇస్తాయని అన్నారు. కోరినా కోర్కెలు ఆరోగ్య సమస్యలకు ఇక్కడ భక్తులు ముడుపులు కట్టి తమ ఈతి బాధలను తీర్చుకుంటారని ప్రసిద్ధి. అలాయంలో స్వామి లక్ష్మీదేవితో కొలువై ఉండటం విశేషం. భక్తులకు ఆర్థిక పరమైన బాధల నివారణ కొరకు ఇక్కడ 11 ప్రదక్షిణలు చేసి తదుపరి కుంకుమార్చన నిర్వహించి అమ్మవారి అనుగ్రహాన్ని పొందుతారు. అలాయంలో ప్రతి నేల ఏకాదశి రోజున కళ్యాణం,రోహిణి నక్షత్రం రోజున పంచామృత అభిషేకం,శుక్రవారం పుష్పాలంకరణ ,రెండవ శనివారం సాయంత్రం సహస్ర దీపాలంకరణ సహిత ఊంజల్ సేవ,మూడవ ఆదివారం శ్రీ సుదర్శన నారసింహ సహిత చెన్నకేశవ స్వామి హెూమం భక్తుల సహకారంతో నిర్వహిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ గుకంటి రాజబాబు రెడ్డి,ధర్మకర్త ఉమ్మెంతల హరిప్రసాద్,భక్తులు ముడుంభై సారిక,గవ్వ విజయ లక్ష్మీ,అంకం భిక్షం మల్లీశ్వరి,గవ్వ అహల్య,మెరెడ్డి సువర్ణ,తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు మండల పరిధిలో లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో లోని

**మునుగోడు : మే0 8. (ప్రజా జ్యోతి)**



అత్యవసర సమావేశ కార్యక్రమంలో ఈరోజు డిసిసిబి కుంభం శ్రీనివాసరెడ్డి విలేకరుల తోటి ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది ఈ కార్యక్ర మంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ శిల పలకాలను ఎవరు తొలగించలేదని మును గోడు అభివృద్ధి దాత శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యాలను ప్రసంగిస్తే ప్రజలు సహించబోరని మునుగోడు క్యాంప్ ఆఫీస్ కేవలం ఆధునిక నిర్మాణము చేపట్టామని అది పునర్నిర్మాణం కాదని గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రారంభించిన శంకుస్థాపన శిలా పలక అలాగే ఉందని ఇకనుండి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై ఎవరైనా దురుసుగా మాట్లాడితే ప్రజలు సహించబోరని ఇకనుండి అయినా అనుచిత వ్యాఖ్యలను మానుకోవాలని పేర్కొన్నారు కార్యక్రమానిముఖ్య అతిథులుగా చండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్,దో టి నారాయణ మునుగోడు మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు , మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు, పందుల భాస్కర్, పాపయ్య, వెంకన్న, మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, చండూర్ మార్కెట్ కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్కు అంతరాయం

### - విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్

**భూదాన్ పోచంపల్లి, మే 08 (ప్రజాజ్యోతి)**పట్టణ పరిధిలోని భద్రావతి కాలనీ మార్కండేయ నగర్ ప్రకాష్ నగర్ రాజీవ్ నగర్ కాలనీలో శుక్రవారం రోజున ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నాం 12 గంటల వరకు పోచంపల్లిలో 11 కేవీ లైన్లో మరమ్మత్తు కోసం పనులు చేపట్టుతుండడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది అని వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

# శ్రీ శ్రీనివాస బగారా కిచెన్ రెస్టారెంట్ ప్రారంభం

### - వ్యాపారములు వినియోగదారుల మన్ననలు పొందాలి





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 08(ప్రజాజ్యోతి):**యువత స్వశక్తితో ఎదుగుతూ,వ్యాపారంలో వినియోగదారుల మన్ననలు పొందాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్లో నూతనముగా ఏర్పాటుచేసిన శ్రీ శ్రీనివాస బగారా కిచెన్ రెస్టారెంట్ ను ప్రారంభించి మాట్లాడారు. నాణ్యమైన ఆహారాన్ని అందించి ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు. యువత ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరుచుకొని స్వశక్తితో వాటిని సాధించేలా కష్టపడాలన్నారు. నేటి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అవకాశాలను సృష్టించుకుంటూ స్వయం ఉపాధి పొందేలా వ్యాపారాలు ప్రారంభించడం అభినందనీయం అన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ,మార్కెట్ డైరెక్టర్ వీరన్న నాయక్,జిల్లా యువజన అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్,నాగుల వాసు,రుద్రంగి రవి,పందిరి మల్లేష్,అబ్దుల్ రహీం,తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి,నర్సింగ్ మహేష్,కోల నాగరాజు,చెంచల నిఖిల్ నాయుడు,నాని,గడ్డం వెంకన్న,నిర్వాహకులు దేవులపల్లి శివ సుమన్(సన్ని),సూర్య తేజ,కుటుంబ సభ్యులు శ్రీనివాసులు రమణ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన వీర్లపాలెం రామాలయం ద్వితీయ పుష్కర బ్రహ్మోత్సవాలు

### - మహా అన్నదాన కార్యక్రమం





**దామరచర్ల, మే 08, ( ప్రజాజ్యోతి ):** దామరచర్ల మండలంలోని వీర్లపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న ద్వితీయ పుష్కర బ్రహ్మోత్సవాలు బుధవారం విజయవంతంగా ముగిశాయి. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు మహా అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల మూడు నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలలో చివరి రోజున మహా పూర్ణాహుతి, ఆలయ రాజ గోపురముల మహా కుంభ సంప్రోక్షణ, సత్తా వర్ణ ప్రదక్షణ మంగళ శాసనాల కార్యక్రమాన్ని పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం వేళ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు అలహరి శేషాచార్యులు, రాఘవాచార్యులు, పవన్ కుమారాచార్యులు, రఘునాథచార్యులు, మాజీ సర్పంచులు చల్లా అంజిరెడ్డి, ఆంగోతు పర్శ్య నాయక్, నేనావత్ కోట నాయక్, సింగిల్ విండో చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, నాగ నాయక్,పాతులోతు బాలు నాయక్, మల్ రెడ్డి కోటిరెడ్డి, రమావత్ శ్రీను నాయక్, లిఫ్ట్ చైర్మన్ మామిడి వెంకన్న యాదవ్, మామిడి మల్లయ్య యాదవ్,గడ్డం నాగరాజు యాదవ్,కేశబోయిన నాగరాజు, కొమ్ము మహేష్, నన్నేబోయిన బాలయ్య, యాతం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ అందాల భామలు రాక సందర్భంగా ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీసు బృందం







**భూదాన్ పోచంపల్లి, మే 08 (ప్రజాజ్యోతి)**పట్టణ కేంద్రంలోని స్థానిక టూరిజం పార్కులో ఈనెల 15వ తేదీన ప్రపంచ అందాల భామలు పర్యటన సందర్భంగా ఏర్పాట్లను క్రైమ్ డీసీపీ నర్సింహా రెడ్డీ అడిషనల్ డీసీపీ శ్యామ్ సుందర్ ఏఆర్ అడిషనల్ డిసిపి వెంకట్ రెడ్డి ఐటి సెల్ డీస్పీ, ఏసీపీ నరేందర్ గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేపట్టేందుకు సంబంధిత ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా ప్రాంతాలలో చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లను అడిగి తెలుసుకుని విలువైన సూచనలు సూచించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి చౌటుప్పల్ రూరల్ సీఐ రాములు బీడీ టీం ఆర్ఐ పోచంపల్లి ఎస్ఐ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.